PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 135 | 30 ఆదివారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన...

● తక్షణ సాయం అందించాలని మోడీకి లేఖ



న్యూఢిల్లీ,ఆగస్ట్29(ప్రజా సీమ) :

నేపాల్‌లో సంభవించిన విధ్వంసకర వరదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఆయన లేఖ రాశారు. నేపాల్‌లో భారీ వరదల కారణంగా పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిందని ఖర్గే పేర్కొన్నారు.

...మిగతా 2 లో...

## క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు...



న్యూఢిల్లీ,ఆగస్ట్29(ప్రజా సీమ) :

జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ క్రీడాభి మానులకు శు భాకాంక్షలు చెప్పారు. యువతరానికి స్ఫూర్తిగా నిలవడంలో క్రీడల ప్రాధాన్యతను పేర్కొన్నారు. నిబద్ధత కలిగిన ప్రతి క్రీడాకారుడిని ప్రశం సించారు. మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పించారు. అలాగే భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ కూడా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు.

...మిగతా 2 లో...



## లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ కోసం ముమ్మర గాలింపు...

● నేపాల్ వరదల్లో మరో విషాదం

● ఆచూకీ లేని ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సిఇవో



న్యూఢిల్లీ,ఆగస్ట్29(ప్రజా సీమ) :

నేపాల్‌లో బీభత్సం సృష్టించిన ఆకస్మిక వరదల్లో ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్ సీఈఓ లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ గల్లంతైంది. ఆయన వ్యక్తిగత పర్యటన నిమిత్తం నేపాల్‌కు వెళ్లినట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది. ప్రస్తుతం ఆయనతో సంబంధాలు తెగిపోయాయని, ఆచూకీ కోసం సంబంధిత అధికారులతో కలిసి గాలిస్తున్నామని తెలిపింది. గోపిశెట్టి కుటుంబ సభ్యులతో సంస్థ సంప్రదింపులు జరుపుతూ, వారికి అవసరమైన సాయాన్ని అంది స్తున్నట్లు పేర్కొంది. కాగా.. నేపాల్-చైనా సరిహద్దు ప్రాంతంలో ఈ నెల 26న సంభవించిన జల ప్రళయంలో పలు రహదారులు, వంతెనలు, భవనాలు కొట్టుకుపోయాయి.

...మిగతా 2 లో...




## మన ఆరోగ్యం... మన ఫోన్‌లోనే...

● అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చాం

● సంజీవని యాప్ ఓ గేమ్ ఛేంజర్

● గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రభుత్వానిదే

● గిరిజన ప్రాంతాల్లో సెల్ టవర్ ద్వారా కనెక్టివిటీ పెంచుతాం

● గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే అందేలా చేస్తాం

● అరకు పర్యటనలో సిఎం చంద్రబాబు

పాడేరు,ఆగస్ట్29(ప్రజా సీమ) :

“ ఏజెన్సీ ప్రాంతానికి వస్తే కొత్త శక్తి, ఉత్సాహం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అల్లూరు జిల్లా అరకులోయ మండలం గన్నెలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చామన్నారు. ఆ రోజుల్లోనే ఆయుర్వేద వైద్యం గిరిజనులకు అందించిన వ్యక్తి అల్లూరి సీతారామ రాజు. ఆయన సేవలకు గుర్తుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టాం. సంజీవని యాప్ ఓ గేమ్ ఛేంజర్. మీకు అనారోగ్యం వస్తే విశాఖ, పాడేరు వెళ్లాల్సి వచ్చేది. మీ ఆరోగ్యం మీ ఫోన్‌లో ఉంది. ఎక్కడికి వెళ్లినా మీ ఆరోగ్యం ఫోన్‌లో చెక్ చేసుకోవచ్చు. ప్రతి ఒక్క గిరిజన బిడ్డకు మెరుగైన ఆరోగ్యం ఇవ్వాలని సంకల్పించాం. గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ఈ ప్రభుత్వానిది. ఏజెన్సీ ఏరియాలో మరికొన్ని సెల్‌టవర్లు పెట్టించి కనెక్టివిటీ పెంచుతాం.

...మిగతా 2 లో...

## ఏజెన్సీలో డ్రోన్లతో వైద్య సేవలు...

● ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో డ్రోన్లతో వైద్య సేవలు

● మందులు, రక్త నమూనాల రవాణాకు డ్రోన్ల వినియోగం

● పీహెచ్‌సీలను జిల్లా ఆసుపత్రులతో అనుసంధానించేలా ప్రణాళిక

● టెక్నాలజీతో ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు

● మారుమూల ప్రాంతాల్లోని ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం అందిస్తామని హామీ

ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాలకు వైద్య సేవలను వేగంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాంకేతికతను వినియోగించుకోనుంది. డ్రోన్ల ద్వారా మందులు, వైద్య పరికరాలను సరఫరా చేసే బృహత్తర ప్రాజెక్టును త్వరలో విస్తృతం చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సాంకేతికత ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చినప్పుడే దానికి నిజమైన సార్థకత లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో తలపెట్టిన డ్రోన్ ప్రాజెక్టును సమీక్షించినట్లు చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్పందిస్తూ, రహదారి సౌకర్యాలు పరిమితంగా ఉండే గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందించడంలో డ్రోన్లు విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాయని అన్నారు.

...మిగతా 2 లో...



## కూటమిది నరికే సంస్కృతి కాదు... నాటే సంస్కృతి

● భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత

● ప్రకృతి, ఆధ్యాత్మికతల అద్భుత సమ్మేళనం “అశ్వత్థ నారాయణ వివాహం”

● అరణ్యారామంలో రావి, వేప మొక్కలు నాటిన నాగబాబు దంపతులు



మంగళగిరి, ఆగస్టు 29 (ప్రజా సీమ) :

ప్రకృతి సంరక్షణలో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు అన్నారు. హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపునకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో సాంప్రదాయ రావి, వేప మొక్కల నాటే కార్యక్రమంలోన అనంతరం రావి, వేప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నాగబాబు మీడియాతో వ భూమాత నుంచే పొందుతున్నాం. మన తల్లిదండ్రులు మనకు పెట్టే ప్రతి ఆహారపు ముద్ద కూడా భూమాత ప్రసాదించినదే. అలాంటి భూమాతకు తిరిగి మనం ఏమి చేస్తున్నాం అని ప్రతి ఒక్కరు ఆలో చించాలి. అడవులను నరికి వేయడం, విచక్షణారహితంగా మైనింగ్ చేయడం, ప్రకృ తిని కాలుష్యం చేయడం ద్వారా మనమే భూమాతను గాయపరుస్తున్నాం.

...మిగతా 2 లో...

## నేపాల్ జల ప్రళయం: ప్రాణాలతో బయటపడ్డ భారతీయుల కన్నీటి గాథలు ఇవిగో!

● నేపాల్ వరద బీభత్సం నుంచి బయటపడ్డ భారతీయులు

● ఆ భయానక క్షణాలను వివరిస్తూ కన్నీటి పర్యంతం

● చెట్టుపై గంటల తరబడి తలదాచుకుని ప్రాణాలు కాపాడుకున్న మహిళ

● కళ్ల ముందే వరదలో కొట్టుకుపోయిన కుటుంబ సభ్యులు

● సహాయం అందించిన ప్రభుత్వాలకు బాధితుల కృతజ్ఞతలు

నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరదల నుంచి ప్రాణాలతో బయటపడి స్వదేశానికి చేరుకున్న భారతీయులు, ఆ భయానక అనుభవాలను గుర్తుచేసుకుంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. హిమాలయ దేశంలో సంభవించిన జల ప్రళయం ఎంతటి విధ్వంసం సృష్టించిందో వివరిస్తూ, తాము అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయట పడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోంది




● 2,500 ఎకరాల్లో భారీ 'స్పోర్ట్స్ సిటీ', 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'

తిరుపతి,ఆగస్ట్29(ప్రజా సీమ) :

అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో మాట్లాడుతూ..

...మిగతా 2 లో...

# కూటమిది నరికే సంస్కృతి కాదు... నాటే సంస్కృతి

మొదటిపేజీ తరువాయి

భూమాతను కాపాడటం మన బాధ్యత మాత్రమే కాదు, మన కర్తవ్యం అన్నారు.

ప్రకృతి పరిరక్షణకు... అశ్వత్థ నారాయణ వివాహం

భారతీయ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన అశ్వత్థ నారాయణ వివాహం సంప్రదాయం ప్రకృతి, ఆధ్యాత్మికత, సామరస్యానికి ప్రతీక. రావి, వేప చెట్లను ఒకే గుంతలో నాటే ఈ సంప్రదాయంలో రావి చెట్టును విష్ణుమూర్తికి, వేప చెట్టును లక్ష్మీదేవికి ప్రతీకలుగా భావించడం మన సంస్కృతిలో ప్రకృతికి ఇచ్చిన విశిష్ట స్థానం. రావి, వేప చెట్లు కలిసి పెరగడం ద్వారా పచ్చని పరిసరాల ఏర్పాటుకు, స్వచ్ఛమైన వాతావరణానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుంది. ఈ చెట్లు దాదాపు 250 జీవరాశులకు ఆవాసంగా మారి, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి.

ఆ ఆలోచనే మమ్మల్ని కలిపింది

ఏదైనా మంచి పని మొదలుపెట్టే ముందు మొక్క నాటడం నా అలవాటు. ప్రకృతిని ప్రేమించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కళ్యాణ్ కి, నాకూ ఒకే రకమైన ఆలోచనలు ఉన్నాయి. గత ప్రభుత్వంలోని వారికి చెట్లను నరకడమే తప్ప, నాటాలనే ఆలోచనే వాళ్లకు రాలేదు. ఏ కార్యక్రమం చేసినా అడ్డవచ్చిన చెట్లను నరుక్కుంటూ పోయారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం కెన్యా వంటి దేశాలే అడవులకు, వన్యప్రాణులకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాయి. మరి జ్ఞానానికి పురిటిగడ్డ అయిన మన భారతదేశం, పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అరణ్యారామం డిజైన్లు పరిశీలించిన నాగబాబు

రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం 24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు. ఈ భవన నిర్మాణాన్ని 10 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ చీఫ్ పి.వి. చలపతిరావు నాగబాబు కి వివరించారు. అలాగే తాడేపల్లి పరిధిలోని అటవీ ప్రాంత వివరాలను తెలియజేశారు. ఈ భవన నిర్మాణ ప్రక్రియలో భాగంగా తొలగించాల్సి వచ్చిన 73 చెట్లను వృథాగా నరికేయకుండా, వేరే చోట విజయవంతంగా పునఃప్రతిష్ఠాపన చేశారు. ఈ విధంగా వేరే చోట నాటిన చెట్లను స్వయంగా పరిశీలించి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, సీసీఎఫ్ గుంటూరు వై. శ్రీనివాసరెడ్డి, సీసీఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏపీ గ్రీన్ బి.ఎన్.ఎన్. మూర్తి, డిఎఫ్ఓ గుంటూరు హిమశైలజ పాల్గొన్నారు.

# నేపాల్ జల ప్రళయం: ప్రాణాలతో బయటపడ్డ భారతీయుల కన్నీటి గాథలు ఇవిగో!

మొదటిపేజీ తరువాయి

హిమాలయ దేశంలో సంభవించిన జల ప్రళయం ఎంతటి విధ్వంసం సృష్టించిందో వివరిస్తూ, తాము అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీహార్, చెన్నై, మహారాష్ట్రకు చెందిన కార్మికులు, యాత్రికులు, పర్యాటకులు సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకుని ఆ భయానక క్షణాలను పంచుకున్నారు. బీహార్‌లోని బెట్టియాకు చెందిన వలస కార్మికులు నేపాల్‌లో సంభవించిన వరదలను "ఊహకు అందని ప్రళయం"గా అభివర్ణించారు. "మేము ఐదు నుంచి ఏడుగురం ఉన్నాం. మాలో ముగ్గురు గల్లంతయ్యారు. ఉన్నట్టుండి 20 అడుగుల ఎత్తున నీరు ముంచెత్తింది. పిల్లలను తీసుకుని కొండపైకి పరుగులు తీశాం. గంట తర్వాత నీరు తగ్గడంతో కిందికి వచ్చి వెతికినా, మా వాళ్ల ఆచూకీ లభించలేదు. మళ్లీ వరద రావొచ్చని, వెంటనే అక్కడి నుంచి వెళ్లిపొమ్మని హెచ్చరించడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చేశాం" అని ఓ కార్మికుడు తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ఉదయం 9:30 గంటలకు పెద్ద శబ్దం విని బయటకు చూడగా, అంతా ధూళీ ధూసరితంగా మారిందని, క్షణాల్లో నీరు చుట్టుముట్టిందని మరో యువకుడు తెలిపాడు. తాము ఎత్తైన ప్రాంతానికి పరుగెత్తామని, కిందికి వచ్చి చూసేసరికి తమ ఇళ్లు గానీ, మనుషులు గానీ కనిపించలేదని కన్నీళ్లతో చెప్పాడు. కైలాస్ మానస సరోవర్ యాత్ర కోసం వెళ్లిన చెన్నైకి చెందిన ఓ మహిళ కూడా ఈ ప్రళయం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆమె అల్లుడు మాట్లాడుతూ, "ఆగస్టు 24న మా అత్తగారు ఖాట్మండు చేరుకున్నారు. 26న చైనా-నేపాల్ సరిహద్దు ఇమ్మిగ్రేషన్ కార్యాలయం వద్దకు బస్సులో వెళ్తుండగా ఈ విపత్తు సంభవించింది. ఊపిరి తీసుకోవడం కూడా కష్టంగా మారడంతో డ్రైవర్ బస్సును వదిలి పారిపోయాడు. బస్సులోని 21 మంది కిందకు దిగి పరుగులు తీశారు. మా అత్తగారు ఓ చెట్టు ఎక్కి సుమారు మూడు, నాలుగు గంటల పాటు అక్కడే ఉండిపోయారు. ఆ తర్వాత నేపాల్ సైనిక సిబ్బంది వారిని రక్షించారు" అని వివరించారు. మహారాష్ట్రకు చెందిన పర్యాటకులు కూడా తమ భయానక అనుభవాలను పంచుకున్నారు. "ప్రాణాలతో బయటపడతామో లేదోనని నిరంతరం ఆందోళన చెందాం. మా పిల్లలు మాకు ఎంతో ధైర్యం చెప్పారు. మొదట అందరం కలిసే వస్తామని చెప్పినా, పరిస్థితి తీవ్రతరం కావడంతో విమానం ఎక్కేందుకు ఒప్పుకున్నాం. మా వద్ద సరైన పత్రాలు లేకపోయినా నేపాల్ అధికారులు ఎంతో సహాయం చేశారు" అని నాగ్‌పూర్‌కు చెందిన ఓ మహిళ తెలిపారు. రోడ్లు కొట్టుకుపోవడం, వంతెనలు కూలిపోవడంతో తమ వాహనాలు ముందుకు వెళ్లలేకపోయాయని మరో ప్రయాణికుడు చెప్పాడు. తమను సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి ఏర్పాట్లు చేసిన భారత, నేపాల్ ప్రభుత్వాలకు, మహారాష్ట్ర ముఖ్యమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# మన ఆరోగ్యం... మన ఫోన్‌లోనే...

మొదటిపేజీ తరువాయి

గిరిజనుల ప్రతి ఒక్క సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తాం. 3 నెలల్లో ఇక్కడ ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగుపరుస్తాం. ఏ వైద్య పరీక్ష అయినా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిపేలా ఏర్పాట్లు చేస్తాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తున్నాం.. దీంతో నేను సంతృప్తి చెందడం లేదు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలన్నీ గిరిజనులకే దక్కాలనేది ఈ ప్రభుత్వ విధానం. అందరికీ ఆమోదయోగ్యమైన జీవోను మళ్లీ తీసుకువస్తామని హామీ ఇస్తున్నా. వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు రోడ్లు వేసేలా చర్యలు తీసుకుంటాం. అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చాం. ఏజెన్సీ ప్రజలకు ఆదాయం అరకు కాఫీ, మిరియాల నుంచి వస్తోంది' అని సీఎం తెలిపారు. గన్నెల పంచాయతీ ఆర్.కె.నగర్‌లో ప్రజలతో ముఖాముఖి నిర్వహించిన సీఎం చంద్రబాబు.. ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలు, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. గర్భిణీతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ గ్రామంలో 47 ఇళ్లు, 189 మంది జనాభా ఉండగా.. ఇక్కడ పాపులేషన్ మేనేజ్‌మెంట్ బాగుందని, అందుకు గల విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఓ మహిళ తన కుమార్తె నీట్ శిక్షణలో ఉందని తెలుపగా.. శెభాష్ అన్న ముఖ్యమంత్రి.. అందరూ ఇదే స్ఫూర్తితో పిల్లలని చదివించాలన్నారు. మహిళలతో మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ఏం చేస్తున్నారు.. ఏం చేయబోతున్నారు? అని ప్రశ్నించారు. అందరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని పథకాలు మీ వరకు చేరుతున్నాయా అని ఆరా తీశారు. చంద్రబాబు రాకను పురస్కరించుకొని ఆర్.కె.నగర్ మహిళలు, చిన్నారులు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ దిశగా సంజీవని వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కనెక్టివిటీ పెంచేందుకు కూడా మారుమూల ప్రాంతాల్లో సెల్ టవర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలు భారం కాదని.. పిల్లలే మన సంపద అని తెలిపారు.

మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందాలని సూచించారు. యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను కూడా ప్రోత్సహించి ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. కొండ ప్రాంతాల్లోని వారికి వైద్య సేవల కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఉండకూడదనేది తన సంకల్పమని ఉద్ఘాటించారు. దీని కోసమే సంజీవని కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో, చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. 'గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలన్నీ స్థానికులకే దక్కేలా జీఓ నంబర్- 3 మేమే తీసుకువచ్చాం. గత పాలకులు నిర్లక్ష్యంతో సుప్రీంకోర్టు దానిని రద్దు చేసింది. ఈ అంశంపై అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయాన్ని త్వరలోనే తీసుకువస్తాం. ఐదు సూత్రాలతో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు చేశాం. అడవితల్లి బాట పేరుతో రూ.1000 కోట్లతో 900 కిలోమీటర్ల రహదారులు వేశాం. 1.60 లక్షల ఇళ్లకు కుళాయి ద్వారా నీరు, సోలార్ రూఫ్ టాప్‌ను కూడా ఏర్పాటు చేస్తాం. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి పెరిగేలా అరకు కాఫీని మరో లక్ష ఎకరాల్లో సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. అరకు ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య పెరిగింది. హోం స్టేల ద్వారా ఆతిథ్యం ఇస్తే గిరిజన కుటుంబాలకు ఆదాయం వస్తుంది. మన ప్రాంతానికి వచ్చే పరిశ్రమల్లో గిరిజన యువత ఉద్యోగాలు సాధించేలా నైపుణ్యాభివృద్ధి కల్పిస్తాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

వచ్చే మూడేళ్లలో లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ కల్పించాలన్నదే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'అత్యవసర వైద్య సేవలను అందించేందుకు జిల్లాలో 150 వాహనాలతో ఎమ్జంగ్÷న్సీ లైఫ్‌లైన్ నెట్‌వర్క్ ఉంది. కొండ ఎంత దూరంలో ఉన్నా... వైద్యం మీ దగ్గరకు రావాలి. మంచి వైద్యం అందాలి. ప్రతి గిరిజన బిడ్డ అందరిలా ఆరోగ్యంగా ఎదగాలి.. అందుకే సంజీవని తీసుకువచ్చాం. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. అదే నిజమైన అభివృద్ధి. గిరిజన ప్రాంతాలకు మంచి వైద్య సేవలు అందేలా రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కంప్లీషన్ మిషన్ తెస్తున్నాం. సికిల్ సెల్, తలసేమియా బాధితులకు నెలకు రూ.10,000 పెన్షన్ అందిస్తున్నాం. గిరిజన బిడ్డలు దేశంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదవాలి. . ఈ గ్రామంలో 47 ఇళ్లు, 189 జనాభా ఉండగా.. ఇక్కడ పాపులేషన్ మేనేజ్‌మెంట్ బాగుందని.. దానికి గల విధానాలను అడిగి తెలుసుకున్నారు. మరొక మహిళ తన కుమార్తె నీట్ కోచింగ్‌లో ఉందని తెలుపగా.. శెభాష్ అని సీఎం ప్రశంసించారు. అందరూ ఇదే స్ఫూర్తితో పిల్లలను చదివించాలని సూచించారు. 'నీకు నీట్ కోసం తెలుసా అమ్మా.. అని సీఎం ఓ తల్లిని అడగ్గా డాక్టర్ కోర్స్ తెలుసు సార్' అని సమాధానం ఇచ్చింది. ఇంకా మిగిలిన మహిళలతో సీఎం మాట్లాడారు. పిల్లల భవిష్యత్తు కోసం ఏం చేస్తున్నారు.. ఏం చేయబోతున్నారని కుశల ప్రశ్నలు వేశారు. అందరి యోగక్షేమాల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి.. వైద్యపరమైన సేవలు, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు ఇక్కడి వరకు చేరుతున్నాయా..? అని సీఎం చంద్రబాబు ఆరా తీశారు. ఒకప్పటితో పోలిస్తే ఈ గ్రామంలో జనాభా బాగా తగ్గారని.. ఎందుకని సీఎం అడిగారు. ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకొని ఆర్కేనగర్ మహిళలు, చిన్నారులు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ హాజరయ్యారు.

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోంది

మొదటిపేజీ తరువాయి

భారతదేశానికే ఆదర్శంగా అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ 'స్పోర్ట్స్ సిటీ', 'స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు కానున్నాయని తెలిపారు. క్రీడలను ప్రోత్సహించటంలో భాగంగా సీఎం చంద్రబాబు.. ప్రముఖుల అకాడమీలను ప్రోత్సహిస్తున్నారన్నారు. పీవీ సింధు, పు÷-లలెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖుల అకాడమీలకు ప్రభుత్వం నుంచి స్థల కేటాయించినట్లు చెప్పారు. అరకు నుంచి తిరుపతి వరకు, శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ప్రపంచంలో ఏ ఈవెంట్ జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక క్రీడాకారుడైనా పాల్గొనాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశాఖపట్నంలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించారన్నారు. రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్'గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని చెప్పుకొచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం(ధ్యాన్‌చంద్ జయంతి), తెలుగు భాషా దినోత్సవం(గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి) సందర్భంగా తిరుపతి వేదికగా క్రీడాకారులకు మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలియ జేశారు. రాబోయే 50 ఏళ్లకు సరిపడా అత్యుత్తమ క్రీడా మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడాభివృద్ధి కోసం రాష్ట్రాన్ని 3 జోన్లుగా(వైజాగ్, అమరావతి, తిరుపతి) విభజన చేసినట్లు తెలిపారు. క్రీడా పరికరాల తయారీ కోసం నెల్లూరు పరిసరాల్లో 1,000 ఎకరాల్లో 'స్పోర్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. తిరుపతిలో కేటాయించిన స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆడిటోరియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం జరుగుతోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు పాఠశాలల గ్రౌండ్లను సీఎస్సార్ నిధులతో అభివృద్ధి చేసి, గ్రామీణ ప్రతిభను వెలికితీసేలా కార్యాచరణను రూపొందించనున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు.

## ప్రధాని మరోమారు
# విదేశీ పర్యటన

మొదటిపేజీ తరువాయి

ఉజ్బెకిస్తాన్‌లో ప్రధాని మోదీకి ఇది నాలుగో పర్యటన కానుంది. ఈ పర్యటనలో భారత్, ఉజ్బెకిస్తాన్ వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు.. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాల్లో పరస్పర సహకారంపై ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. అలాగే డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య తదితర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తరించే అంశాలపై కూడా చర్చలు జరగనున్నాయి. భారత్ 'విక్షిత్ భారత్ 2047' అభివృద్ధి దార్శనికతతో పాటు ఉజ్బెకిస్తాన్ 'ఉజ్బెకిస్తాన్-2030' అభివృద్ధి ప్రణాళికలపై కూడా ఇరు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి జరగనుంది. భవిష్యత్‌లో ఆర్థిక, సాంకేతిక, మౌలిక వసతుల రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకునే అవకాశాలను పరిశీలించనున్నారు. తాష్కెంట్‌లో ప్రధాని మోదీ పలు ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించడంతో పాటు తాష్కెంట్ స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా సందర్శించనున్నారు. ఉజ్బెకిస్తాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు కిర్గిజ్ రిపబ్లిక్‌లో పర్యటించనున్నారు. కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ బిష్కెక్‌కు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ÷ూఅక్ష 25వ వార్షికోత్సవం సందర్భంగా ఈ శిఖరాగ్ర సమావేశం జరగనుంది. 2017 నుంచి భారత్ ÷ూఅక్షలో పూర్తి సభ్యదేశంగా కొనసాగుతోంది. అక్ష సమావేశంలో భద్రత, అనుసంధానం, ప్రాంతీయ సహకారం, అభివృద్ధి అవకాశాలపై భారత ప్రాధాన్యతలను ప్రధాని మోదీ ప్రస్తావించనున్నారు. ఈ సందర్భంగా ÷ూఅక్ష సభ్యదేశాల నేతలతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అలాగే కిర్గిజ్ రిపబ్లిక్‌లో జరిగే 6వ వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి కూడా ప్రధాని మోదీ హాజరు కానున్నారు. మధ్య ఆసియా సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే ఈ క్రీడలు ప్రాంతీయ సాంస్కృతిక సంబంధాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి.

# నేపాల్ వరదలపై మల్లికార్జున ఖర్గే ఆందోళన...

మొదటిపేజీ తరువాయి

వరదల కారణంగా 500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు 1,000 మందికి పైగా గల్లంతైనట్లు ఖర్గే తన లేఖలో తెలిపారు. వేలాది మంది ప్రజలు ఆహారం, మందులు, నివాసం, ఇతర అత్యవసర సదుపాయాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని బాధితులకు అవసరమైన మానవతా, సహాయక చర్యలను అందించాలని ఖర్గే కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసి, బాధితులకు అవసరమైన ఆహారం, మందులు, నివాసం వంటి అత్యవసర సదుపాయాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వరదల కారణంగా నేపాల్‌లోని వివిధ ప్రాంతాల్లో భారతీయులు, భారతీయ మూలాలున్న వ్యక్తులు కూడా చిక్కుకుపోయారని ఖర్గే తెలిపారు. వారిని గుర్తించి సురక్షితంగా భారత్‌కు తరలించేందుకు రెస్క్యూ, తరలింపు చర్యలను ముమ్మరం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి సహాయక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఖర్గే తన లేఖ ద్వారా స్పష్టం చేశారు. బాధిత ప్రజలకు మానవతా దృక్పథంతో అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు.

## లక్ష్మీనాథ్ గోపిశెట్టి ఆచూకీ కోసం
# ముమ్మర గాలింపు...

మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా నేపాల్‌లోని రసువా జిల్లా, చైనాలోని టిబెట్ ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లింది. సహాయక చర్యలకు ప్రతికూల వాతావరణం, దెబ్బతిన్న రవాణా, సమాచార వ్యవస్థలు సవాలుగా మారాయి. ఈ విపత్తు కారణంగా వందలాది మంది భారతీయుల ఆచూకీ గల్లంతైనట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. సుమారు 320 మంది భారతీయులు ఇంకా అందుబాటులోకి రాలేదని వెల్లడించింది. అటు చైనాలో సుమారు 400 మంది భారతీయులు చిక్కుకున్నప్పటికీ సురక్షితంగా ఉన్నారంది. ఆయా కుటుంబ సభ్యులు వారితో కాంటాక్ట్‌లో ఉన్నారని తెలిపింది. చైనా వైపు చిక్కుకున్న వారిలో కొంతమంది ఇప్పటికే నేపాల్‌కు చేరుకున్నారు. తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయులు కూడా సురక్షితంగా ఢిల్లీ చేరుకున్నారు. నేపాల్‌లో సహాయక చర్యలు కొనసాగుతుండగా, గల్లంతైన భారతీయుల ఆచూకీ కోసం భారత దౌత్య అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గోపిశెట్టి ఇన్ఫోసిస్ పబ్లిక్ సర్వీసెస్‌కు నాయకత్వం వహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యూహరచన, సాంకేతికత, కార్య కలాపాలు, డిజిటల్ పరివర్తనలో సలహాదారుడిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇన్ఫోసిస్‌లో గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్‌గా, యాక్సెంచర్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.

# ఏజెన్సీలో డ్రోన్లతో వైద్య సేవలు..

మొదటిపేజీ తరువాయి

డ్రోన్ల ద్వారా రక్త నమూనాలను సేకరించడం, అత్యవసర ఔషధాలను వేగంగా చేరవేయడం వంటివి ఈ ప్రాజెక్టులో కీలకమని వివరించారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (పీహెచ్‌సీ) జిల్లా ఆసుపత్రులతో, ఇతర వైద్య విభాగాలతో అనుసంధానించడం సులభతరం అవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా ఉన్న ఈ విధానాన్ని మరింత వ్యవస్థీకృతం చేసి, అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతంలో నివసించే ప్రతి పౌరుడికీ నాణ్యమైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. టెక్నాలజీ సహాయంతో ఆరోగ్య సేవలను మరింత వేగవంతం చేసి, ప్రజల ప్రాణాలను కాపాడే వ్యవస్థలను బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ ద్వారా ఈ వివరాలను పంచుకున్నారు.

## క్రీడాకారులకు ప్రధాని మోడీ
# శుభాకాంక్షలు...

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను షేర్ చేశారు. ప్రతి క్రీడాకారుడికి.. మీ అంకితభావం, అభిరుచి, పట్టుదల అందరికీ గర్వకారణం. తరతరాలకు స్ఫూర్తినిచ్చే ప్రతిభావంతుడైన దిగ్గజ మేజర్ ధ్యాన్ చంద్‌కు నివాళు లర్పిస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. క్రీడలు అంటే కేవలం గెలవడం మాత్రమే కాదని నేనెప్పుడూ నమ్ముతా. కలలు కనడం, కష్టపడటం, ఎదురుదెబ్బలను తట్టుకొని ముందుకు సాగడం నేర్పిస్తాయి. జాతీయ క్రీడాదినోత్సవం నాడు యువతను మరింత ఎక్కువగా గేమ్స్ ఆడేలా ప్రోత్సహిద్దాం క్రికెటర్ శిఖర్ ధావన్ అన్నారు.

# సీఎం చంద్రబాబుతో డాక్టర్ దగ్గుబాటి నవీన్ భేటీ

**రాజంపేట (ప్రజా సీమ):**

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తో విజయవాడలో శనివారం రాజంపేటకు చెందిన ప్రముఖ దంత వైద్యులు, టిడిపి యువ నాయకులు డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట మున్సిపల్ చైర్మన్ స్థానానికి తాను పోటీ చేయడానికి ఆసక్తిగా ఉన్నానని సీఎం చంద్రబాబుకు వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. తాను, తన కుటుంబీకులందరూ టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలుగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నామన్నారు. ఇటీవల మన కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నామన్నారు. అంతేకాక అనాధలను ఆదుకోవడం, వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం, పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం, సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ పట్టణంలో ఇంటింటా పరిచయం కలిగి ఉన్నానని తెలిపారు .ఈ పరిస్థితుల్లో తనకు చైర్మన్ స్థానానికి పోటీ చేసే అవకాశం కల్పిస్తే సునాయాసంగా గెలుస్తానని ఈ విషయం సానుకూలంగా పరిశీలించాలని సీఎంకు విన్నవించారు. సీఎం ఈ విషయం పై సానుకూలంగా స్పందించారు అని ఆయన తెలిపారు.




# తెదేపాలో సమర్థవంతమైన యువనేత నాదెండ్ల అరుణ్ తేజ్

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ ప్రశంసలు

## - పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

తెలుగుదేశం పార్టీలో మదనపల్లె పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ (చింటూ) చురుకైన యువనేత అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి ప్రశంసించారు. శనివారం పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిల ఆధ్వర్యంలో నాదెండ్ల అరుణ్ తేజ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ పఠాన్ ఖాదర్ ఖాన్,పట్టణ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రామాంజనేయులు,సంగం రమేష్ తదితర తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి నాదెండ్ల అరుణ్ (చింటూ)కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితులలో ఉన్న సమయంలో పార్టీ బలోపేతానికి అరుణ్ తేజ అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిందన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, ప్రజలు,తెలుగుదేశం పార్టీకి మరింత సేవ చేయాలన్నారు. కుటుంబ పెద్దలుగా పార్టీ నాయకులందరూ ఆయనకు తమ ఆశీస్సులు అందించారు. ప్రజాసేవే లక్ష్యంగా పార్టీ బలోపేతమే ధ్యేయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.



# సాధిక్ మా కుటుంబాన్ని నాశనం చేశాడు, నేను అనాథనయ్యా...

## - మీడియా ముందు ఏఈ నూకరాజు మనవడు ఆవేదన





**కాకినాడ జిల్లా(ప్రజా సీమ**

ఏఈ నూకరాజు మనవడు కార్తికేయరెడ్డి నేడు కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్లను కలిశాడు. ఈ సందర్భంగా బాలుడు కార్తికేయరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన తండ్రిని సాధిక్ కెమికల్ మిక్స్ చేసి చంపేశాడన చెప్పాడు. ప్రోటీన్ షేక్ లో కెనడా కెమికల్ కలిపి క్రూరంగా చంపేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. తన తల్లిని రోజు కొట్టి చిత్రహింసలు పెట్టేవాడని చెప్పాడు. నోరు విప్పితే టెర్రరిస్టులకు అమ్మేస్తానని తనను బెదిరించాడని, తన కుటుంబాన్ని నాశనం చేశాడని ఆవేదన చెందాడు. తనను అనాథను చేశాడని, ఇప్పుడు తనకు ఎవరూ లేరు అంటూ ఎమోషనల్ అయ్యాడు. బయటకు వెళ్లాలంటే భయమేస్తోందని అన్నాడు.ప్రస్తుతం తాను 5వ తరగతి చదువుతున్నానని, మూడవ తరగతి నుండి సాధిక్ తనకు పరిచయం అని చెప్పాడు.తరవాత తాను స్కూల్ మారినప్పటికి తన అకాడమీలోనే చేరిపోయాడని అన్నాడు. సాధిక్ ను కఠినంగా శిక్షించాలని కార్తికేయ డిమాండ్ చేశాడు. ఇదిలా ఉంటే సాధిక్ వేధింపుల వల్ల కార్తికేయ అనాథగా మిగిలిపోవాల్సి వచ్చింది. కార్తికేయతో ఉన్న పరిచయంతో సాధిక్ అతడి తల్లి సౌజన్యకు దగ్గరయ్యాడు. ఆమెను పరిచయం చేసుకుని తన చేతిలో కీలుబొమ్మగా మార్చుకున్నాడు. చివరికి ఆస్తికోసం కార్తికేయ తండ్రికి విషం ఇచ్చి చంపేశాడు. అక్కడితో ఆగకుండా సౌజన్యను వేధించడంతో ఆమె తన తల్లి, తండ్రి, కుమారుడితె నదిలో దూకేశారు. వారిలో కుమారుడు కార్తికేయ ఒక్కడే ప్రాణాలతో బయటపడ్డాడు.?? సాధిక్ వల్ల కుటుంబం సర్వనాశనం, నన్ను అనాథగా మార్చాడు: కార్తికేయరెడ్డి ఆవేదను రియాన్ష్ కార్తికేయరెడ్డి (10) ఆవేదన వ్యక్తం చేశాడు.కాకినాడకు చెందిన రైఫిల్ షూటింగ్ కోచ్ షేక్ సాధిక్ఖాన్ వేధింపుల కారణంగా తన కుటుంబం మొత్తం నాశనమైందని, తాను అనాథగా మిగిలానని చెప్పాడు. తనకు ఇప్పటికీ భయంగా ఉందని, బయటకు రావాలంటే భయపడుతున్నట్లు తెలిపాడు. సాధిక్కు పెద్ద పనిష్మెంట్ ఇవ్వాలని బాలుడు కోరాడు.కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు ని కలిసిన అనంతరం కార్తికేయరెడ్డి మీడియాతో మాట్లాడాడు. కార్తికేయరెడ్డి తాను మూడో తరగతి నురే రైఫిల్ షూటింగ్పై ఆసక్తి ఉందని, పాఠశాలలో శిక్షణ పొందుతున్న సమయంలో కోచ్ అయిన సాధిక్ఖాన్తో తన తల్లి సౌజన్యకు పరిచయం ఏర్పడిందని తెలిపాడు. తాను చదివే స్కూల్లో టీసీ ఇచ్చి పంపడంతో ఫోన్ నెంబర్ ఇస్తే సాధిక్ ఉన్న చోట జాయిన్ అయ్యానని తెలిపాడు. అప్పటినుంచి సాధిక్ఖాన్ తన తల్లి సౌజన్యను నిత్యంకొడుతూ, తీవ్రంగా చిత్రహింసలకు గురిచేసేవాడని బాలుడు తెలిపాడు.కెమికల్స్ కలిపి నాన్నను హత్య చేశాడున తండ్రిని సాధిక్ హత్య చేశాడని బాలుడు కార్తికేయ రెడ్డి ఆరోపించాడు. ప్రొటీన్ షేక్లో రసాయనలు (సైనైడ్) కలిపి తన తండ్రి జగదీష్రెడ్డిని సాధిఖ్ఖన్ హతమార్చాడని సంచలన ఆరోపణలు చేశాడు. ఈ విషయాల గురించి ఎవరికైనా చెబితే తనను టెర్రరిస్టులకు అమ్మేస్తానని సాధిక్ బెదిరించేవాడని, దీంతో భయపడి ఎవరికీ చెప్పుకోలేకపోయానని తెలిపాడు. సాధిక్ ఖాన్ పెట్టిన టెర్రర్, బ్లాక్మెయిలింగ్తో తన తాత ఏఈ నూకరాజు, అమ్మమ్మ మీనా, తల్లి సౌజన్యలు గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపాడు. ఆ ప్రమాదం నుండి తాను మాత్రం ప్రాణాలతో బయటపడ్డానని తెలిపాడు. ప్రస్తుతం తనకు ఎవరూ లేరని, అనాథగా మారానని చెప్పడం అందరినీ కలిచివేస్తోంది. బయటకి రావాలన్నా భయమేస్తోందని, నిందితుడు సాధికాన్కు ఉరిశిక్ష పడేలా చేసి తమకు న్యాయం చేయాలని ఆ బాలుడు కోరాడు.

### సాధిక్కు ఉరి తీయాలి: జనసేన ఎంపీ

: రాజమండ్రిలో ఆత్మహత్యకు పాల్పడ్డ నూకరాజు ఫ్యామిలీ కేసును సీబీఐకి అప్పగించాలని జనసేన ఎంపీ ఉదయ్ కోరారు. 'నలుగురి మృతికి సాధిక్ కారణమయ్యాడు. సౌజన్యను శారీరకంగా, మానసికంగా వేధించాడు. లవ్ జిహాద్కు పాల్పడ్డాడు. సాధిక్ తరఫున బార్ అసోసియేషన్ వాదించొద్దు. అతడిని ఉరి తీయాలి. దీనిపై ప్రధాని, కేంద్ర హోంమంత్రికి లేఖ రాస్తా' అని తెలిపారు. బాధిత కుటుంబంతో కలిసి ఆయన ఇవాళ కలెక్టర్ను కలిశారు.

### సౌజన్యను పెళ్లి చేసుకోవాలని సాధిక్ కుట్ర!

ఏఈ. నూకరాజు ఫ్యామిలీ సూసైడ్ కేసులో ప్రధాన నిందితుడు సాధిక్ రిమాండ్ రిపోర్టులో పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారని సమాచారం. 'సౌజన్యను పెళ్లి చేసుకోవాలని సాధిక్ కుట్ర చేశాడు. డబ్బు, బంగారం, ఆస్తి పత్రాలు లాక్కొనేందుకు యత్నించాడు. మతం మారాలని సౌజన్యపై ఒత్తిడి చేశాడు. గతంలోనూ ఆమె భర్త జగదీశ్పై కత్తితో దాడి చేశాడు' అని రిపోర్టులో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

# శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

## వాన దేవుడా కరుణించవయ్యా స్వామి

**సిద్ధవటం ప్రజా సీమ**

వానదేవుడు కరుణించి వర్షం కురవాలని రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుతూ అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు సిద్ధవటం మండలంలోని రామస్వామి పల్లె సమీపాన వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆ ప్రాంత రైతులు మాట్లాడుతూ వానదేవుడు కరుణించి వర్షం కురవాలని అంజన్నకు, ఆకు పూజ, పంచామృత అభిషేకాలు నిర్వహించి వాన దేవా, కరుణించు స్వామి అంటూ పూజ నిర్వహించి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేసి ప్రత్యేక కోలాటాలు నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామపంచాయతీ ప్రజలు రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో.. శాంతియుతంగా నిర్వహించాలి

## ఉత్సవ కమిటీలతో పోలీసుల సమావేశం.. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని:





### సీఐ శ్రీనివాసులు

**పుల్లంపేట,(ప్రజా సీమ)**

రాబోయే వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఉత్సవ కమిటీలకు సూచించింది. పుల్లంపేట పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పుల్లంపేట మండలంలోని వివిధ గ్రామాల వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రేణిగుంట డీఎస్పీ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశానికి కోడూరు రూరల్ సీఐ డి. శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుల్లంపేట ఎస్ఐ వి. చిన్న రెడ్డెప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన పోలీసు మార్గదర్శకాలను వివరించారు.

ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ, వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముందుగా పోలీస్ శాఖ అనుమతులు తీసుకోవాలని, మండపాలు ప్రజలకు, ట్రాఫిక్కు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా రాత్రి 10 గంటల తర్వాత అధిక శబ్దంతో డీజేలు, సౌండ్ సిస్టమ్లు వినియోగించరాదని హెచ్చరించారు. రాజకీయ జెండాలు, పోస్టర్లు, రెచ్చగొట్టే నినాదాలు, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే కార్యక్రమాలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. నిమజ్జన ఊరేగింపులు పోలీసుల అనుమతించిన మార్గం, తేదీ, సమయం ప్రకారమే నిర్వహించాలని, ఊరేగింపులో పాల్గొనే వారు మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించి ఉండరాదని తెలిపారు. ప్రధాన మండపాలు, జనసమ్మర్ద ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిటీలకు సూచించారు. అలాగే వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికల్లో తప్పుడు, రెచ్చగొట్టే లేదా వివాదాస్పద సందేశాలు, పోస్టులు ప్రచారం చేయరాదని, అలాంటి సమాచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

"భక్తితో వినాయక ఉత్సవాలు -- బాధ్యతతో నిర్వహణ -- పోలీసులతో సమన్వయంతో శాంతియుత వాతావరణం" అనే లక్ష్యంతో ప్రతి గ్రామ ఉత్సవ కమిటీ పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని సీఐ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పుల్లంపేట ఎస్ఐ వి. చిన్న రెడ్డెప్ప, పోలీసు సిబ్బంది, పుల్లంపేట మండలంలోని వివిధ గ్రామాల వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# నేడు జరిగే నీట్ - పీజీ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**



నేడు అనగా ఆదివారం జరిగే నీట్ : పీజీ పరీక్షకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని మదనపల్లె (మిట్స్,ఆదిత్య),రాయచోటి (శ్రీ సాయి,భాస్కర్) ఇంజనీరింగ్ కళాశాల కేంద్రాల్లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నీట్ – పీజీ పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 8.30 గంటల తర్వాత ఎవరినీ అనుమతించరన్నారు. భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షా కేంద్రాల చుట్టూ 200–300 మీటర్ల పరిధిలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని,ఆ పరిధిలోని జిరాక్స్ సెంటర్లు తప్పనిసరిగా మూసివేయాలన్నారు. కేంద్రాల్లోకి మొబైల్స్,ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నిషేధమని పేపర్ లీక్ వదంతులు సృష్టించినా,అక్రమాలకు పాల్పడినా కఠిన క్రిమినల్ చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# వర్ల రామయ్యను సత్కరించిన మందా శ్రీనివాసులు

రాజంపేట (ప్రజా సీమ)

ఎమ్మెల్సీగా ఎన్నికైన వర్ల రామయ్యకువిజయవాడలో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభకు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు వర్ల రామయ్యను ఆయన శాలువా, పూలగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.?అనంతరం వర్ల రామయ్య కు మందా శ్రీనివాసులు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి నిబద్ధతతో కృషి చేస్తున్నానని ఆయన వివరించారు. పార్టీ నాయకులు మదన్ మోహన్ రెడ్డి, పసుపులేటి బ్రహ్మయ్య, మేడా మల్లికార్జున రెడ్డి, బత్యాల చెంగల్రాయుడు, సుగవాసి బాలసుబ్రహ్మణ్యంతో పాటు, ప్రస్తుతం రాజంపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుతో కలిసి పార్టీ గెలుపు కోసం కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.?గత వైసిపి ప్రభుత్వ హయాంలో తనపై దాడులు జరిగాయని, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురైనప్పటికీ పార్టీ పట్ల విధేయతగా నిలిచానని గుర్తుచేశారు. ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సందర్భంలో రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవిని కేటాయిస్తానని అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తగిన గుర్తింపు లభించేలా, తనకు రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి దక్కేలా రికమండ్ (సిఫార్సు) చేయాలని ఎమ్మెల్సీ వర్ల రామయ్యను మందా శ్రీనివాసులు సవినయంగా కోరారు.



# మదనపల్లె ముమ్మరంగా ఇంటింటికి టిడిపి కార్యక్రమం

## - ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి ఇంటింటికి టిడిపి కార్యక్రమం అట్టహాసంగా జరుగుతోంది. అందులో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలో 23,24 వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రెండేళ్ల కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ఎమ్మెల్యే షాజహాన్ బాషా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డులోకి వెళ్తే ప్రజల్లో విశేష స్పందన ఉందని,సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని,తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ,మహిళా నాయకులు పులి మహాలక్ష్మి,మాజీ కౌన్సిలర్ రాధ,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్,గంగారపు రామ్మూర్తి నాయుడు,టౌన్ బ్యాంక్ డైరెక్టర్ జోళపాళ్యం దేవేంద్ర,వెంకటరమణ స్వామి దేవాలయం చైర్మన్ నవీన్ చౌదరి,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,జే.వి రమణ,శశి కుమార్,ఎమ్మార్పీఎస్ వాసు,రెడ్డి బూ,పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# సంయుక్తంగా తెలుగు భాషా- అంతర్జాతీయ క్రీడా దినోత్సవాలు

రాజంపేట (ప్రజా సీమ):

వ్యావహారిక భాషను ప్రజలకు చేరువ చేయడా నికి గిడుగు రామమూర్తి చేసిన కృషికి గుర్తిం పుగా తెలుగు భాషా దినోత్సవం,సమాజంలో సామాజిక మార్పులు తీసుకురావడానికి, క్రీడల ద్వారా ప్రపంచ దేశాల మధ్య శాంతి, ఐక్యతను పెంపొందించడానికి అంతర్జాతీయ క్రీడా దినోత్సవం ప్రతి ఏటా నిర్వహిస్తున్నారని ప్రధానోపాధ్యురాలు కె.భారతి అన్నారు. రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పీఎం శ్రీ ఎస్.జె.ఎస్ఎం.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవం, అంతర్జాతీయ క్రీడా దినో త్సవాలను సంయుక్తంగా వేడుకగా నిర్వహించారు. ప్రధానోపాధ్యురాలు కె.భారతి, తెలుగు భాషా ఉపాధ్యాయులు యం.చెన్న కేశవులు,సువర్ణ సుందరి,పిడి. డాక్టర్ ప్రణవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు వాడుక భాషోద్యమ ఆద్యుడు గిడుగు వెంకట రామమూర్తి,హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్రీడల్లో,వ్యాసరచనలో, చిత్ర లేఖనలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం గావించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఇంకా ఈ సమావేశంలో యం.ఓబులేసు, పి.శ్రీ రాములు,శివ ప్రసాద్ గౌడ్, ఎస్.ప్రభాకర్రావు, అనిల్, మేరీ, అమరావతి, మధువాణి, ప్రణవి, డి.శ్రీనివాసులు ఆచారి, యం.సాయినాథ్, ప్రశాంత్, సి.ఆర్.పి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# కంప్యూటర్ నెట్‌వర్క్‌పై మిట్స్‌లో పరిశ్రమ ఆధారిత ఉపన్యాసం

## నెట్‌వర్కింగ్ రంగంలో విస్తృత అవకాశాలు

### - శ్యాంసంగ్ ఆర్ అండ్ డీ ఆర్కిటెక్ట్ కొప్పెర్ల రంజిత్ కుమార్ వెల్లడి





– మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) విభాగం ఆధ్వర్యంలో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) సహకారంతో కంప్యూటర్ నెట్‌వర్క్స్ అంశంపై శనివారం పరిశ్రమ ఆధారిత అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని శ్యాంసంగ్ ఆర్అండ్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో ఆర్కిటెక్ట్‌గా పనిచేస్తున్న కొప్పెర్ల రంజిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ నెట్‌వర్క్స్ అనేది కేవలం సిలబస్‌లోని ఒక సబ్జెక్ట్ మాత్రమే కాదని, నేటి డిజిటల్ ప్రపంచానికి వెన్నెముకగా నిలిచే కీలక సాంకేతిక పరిజ్ఞానమని తెలిపారు. మనం ప్రతిరోజూ ఉపయోగించే మొబైల్ ఫోన్లు,ఇంటర్నెట్, వీడియో కాల్స్,సోషల్ మీడియా,క్లౌడ్ అప్లికేషన్లు,ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి అనేక సేవల వెనుక నెట్‌వర్కింగ్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. తరగతి గదిలో విద్యార్థులు నేర్చుకునే టీసీపీ/ఐపీ, నెట్‌వర్క్ ప్రోటోకాల్స్,రూటింగ్,టన్నెలింగ్,డేటా ట్రాన్స్‌మిషన్ వంటి అంశాలు వాస్తవ పరిశ్రమలో 4జి,5జి, వోఎల్టిఈ ,క్లౌడ్ నెట్‌వర్క్స్,టెలికాం మౌలిక సదుపాయాల్లో ఎలా ఉపయోగపడుతున్నాయో పలు ఉదాహరణలతో వివరించారు. ప్రస్తుతం 5జి సాంకేతికత వేగంగా విస్తరిస్తుండగా ,6జి టెక్నాలజీపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయని,ఈ నేపథ్యంలో నెట్‌వర్కింగ్ రంగంలో విద్యార్థులకు విస్తృతమైన ఉపాధి,పరిశోధన అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు,బిగ్ డేటా అనలిటిక్స్,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ),క్లౌడ్ ఆధారిత సేవలు విస్తరిస్తున్న నేపథ్యంలో డేటా సెంటర్ల ప్రాధాన్యత మరింత పెరిగిందన్నారు. డేటా సెంటర్లలో అధిక వేగం,తక్కువ ఆలస్యం ,విశ్వసనీయత, భద్రత,నిరంతర అనుసంధానం అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకోవాలని సూచించారు. విరేషార్క్ ద్వారా నెట్‌వర్క్ ట్రాఫిక్‌ను విశ్లేషించడం,గిట్ హబ్ ద్వారా కోడ్,ప్రాజెక్టులను నిర్వహించడం,సాకెట్ ప్రోగ్రామ్మింగ్ ద్వారా క్లయింట్-సర్వర్ కమ్యూనికేషన్‌ను అర్థం చేసుకోవడం వంటి నైపుణ్యాలపై పట్టు సాధించాలని తెలిపారు. ఓపెన్ సోర్స్ 4జి/5జి ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి చిన్న ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా పరిశ్రమకు అవసరమైన సమస్య పరిష్కార నైపుణ్యాలను పొందించుకోవచ్చున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్‌వర్క్, సమస్య పరిష్కార సామర్థ్యం, నిరంతర అభ్యాసం వంటి నైపుణ్యాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పరిశ్రమ అవసరాలను ముందుగానే అర్థం చేసుకుని ప్రాక్టికల్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమల సందర్శనల ద్వారా తమను తాము ఉద్యోగాలకు సిద్ధం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డీన్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీదేవి,కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఆర్.నిత్య,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజంపేటలో 'భూ పరిష్కార వేదిక': అర్జీల వరద!






**త్వరితగతిన భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**హాజరైన సబ్ కలెక్టర్ భావనా, టీడీపీ నాయకులు జగన్మోహన్ రాజు**

రాజంపేట (ప్రజా సీమ):

భూములకు సంబంధించిన సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపే లక్ష్యంతో రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం డివిజన్ స్థాయి 'భూ పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ భావనా, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఒక నెల--ఒక నియోజకవర్గం, నాలుగు సందర్శనలు" కార్యక్రమ ప్రణాళికలో భాగంగా ఈ ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా రాజంపేట డివిజన్ వ్యాప్తంగా ఉన్న భూ బాధితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**అర్జీల స్వీకరణ- తక్షణ చర్యలు:**

కార్యక్రమంలో భాగంగా భూ బాధితుల నుంచి వివిధ రకాల భూ సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించారు. ముఖ్యంగా రెవెన్యూ రికార్డుల్లో తప్పులు, భూ హక్కుల పత్రాల జారీ, సరిహద్దు వివాదాలు తదితర అంశాలపై ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. బాధితులు అందజేసిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో వేగంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ భావనా ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# శ్రీ శాంతినికేతన్ హైస్కూల్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

## గిడుగు వెంకట రామమూర్తికి నివాళులు.. తెలుగు భాష గొప్పతనాన్ని చాటిన విద్యార్థులు

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలోని శ్రీ శాంతినికేతన్ హైస్కూల్‌లో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గిడుగు వెంకట రామమూర్తి జీవితం, తెలుగు భాష అభివృద్ధికి ఆయన చేసిన విశేష సేవలను విద్యార్థులకు వివరించారు. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి తెలుగు భాషకు కొత్త దిశను చూపిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు .విద్యార్థులు పద్యాలు, ప్రసంగాలు, తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేసే సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా తెలుగు తల్లి వేషధారణలో వచ్చిన చిన్నారులు దీప్తి, సుధీక్ష, ప్రజ్ఞ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని తెలుగు భాషను ప్రేమిద్దాం.. పరిరక్షిద్దాం అనే సందేశాన్ని చాటారు.



# ఘనంగా జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

(ప్రజా సీమ):-

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కేంద్రం సమీపంలోని జయదర్శిని వెంచర్లో వెలసిన శ్రీ లక్ష్మీ భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 26 నుండి 29 వరకు అంగరంగ వైభవంగా జరిగాయి.ఇట్టి కార్యక్రమాలు ఆలయ కార్య నిర్వహణాధికారి గాలిదేవర రాధాకృష్ణ శర్మ,ధర్మాధికారులు సాయిబాబ మరియు వర్మ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతినిత్యం ఉదయం 6:30 గంటలకు విశ్వక్సేన పూజ, పుణ్యాహ వచనం,పంచామృత ద్రవ్యారాధన, అనంతరం శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం వస్త్రాలంకరణ,పవిత్ర సమర్పణ, సర్వదైవత్య హోమం నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు సమర్పించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటల నుండి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలు ఆలయ ప్రదక్షిణ (గ్రామోత్సవం) కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ప్రధాన కుంభ ఆవాహన,హౌత్ర ప్రశంసనం,మహా శాంతి హోమం,హారతి మరియు తీర్థ ప్రసాద నివేదన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన 29 వ తేదీ శనివారం నాడు ఉదయం 6.30 గంటల నుండి విశ్వక్సేన పూజ,పుణ్యా హవాచనం,అగ్ని ధ్యానం,ఉక్త హోమము,పవిత్ర విసర్జన, ఉత్సవ విగ్రహాలకు స్నపన,పూర్ణాహుతి,ప్రధాన కుంభం,ఆలయ ప్రదక్షిణ ప్రవేశం, కుంభ జల ప్రోక్షణ,అర్చన నివేదన,హారతి,బ్రహ్మఘోష కార్యక్రమాలు నిర్వహిం చారు.భక్తులు స్వామివారి బ్రహ్మోత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.ఆలయ పురోహితులు భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు. ఈకార్య క్రమంలో భాగంగా శనివారం నాడు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాసీమ

# ఓటర్ల జాబితా సవరణపై బీజేపీ ప్రత్యేక దృష్టి





## -అధికారులకు ఫారం 7ల అందజేత

గొల్లప్రోలు,(ప్రజా సీమ )

కాకినాడ జిల్లా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా గొల్లప్రోలు పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు శనివారం అధికారులను కలిసి పలు దరఖాస్తులను అందజేశారు. బీజేపీ సీనియర్ నాయకుడు,బీఎల్ఏ--1 (బూత్ లెవల్ ఏజెంట్) గండి కొండలరావు ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధుల బృందం గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతిని,తహసీల్దార్ వెంకట భాస్కర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో మార్పులు,చేర్పులు అనర్హుల తొలగింపునకు సంబంధించి నాలుగు ఫారం 7 దరఖాస్తులను వారికి సమర్పించారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలోని పలు అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఎస్ఐఆర్ సభ్యుడు దాట్ల వెంకట సూర్యనారాయణ రాజు, పిఠాపురం నియోజకవర్గం టోలి సభ్యుడు అడబాల వీర మోహనరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రీ సత్యనారాయణ (అన్నారం) పోసిన సత్యనారాయణ, మలిరెడ్డి నారాయణరావు,కోశెట్టి అడవిరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని సేవలో శ్రీరామ్ చినబాబు

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలోని అతి పురాతన పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని శనివారం రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టీడీపీ సీనియర్ నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆలయ అభివృద్ధి ఎంతో అద్భుతంగా జరుగుతోందని,మదనపల్లి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి,నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వెల్లడించారు.



# రాజంపేట పాత బస్టాండ్‌లో ఫ్లెక్సీ బీభత్సం





## రాజంపేట పాత బస్టాండ్‌లో ఫ్లెక్సీ బీభత్సం
## ఇద్దరికి తీవ్ర గాయాలు
## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

రాజంపేట (ప్రజా సీమ):

కడప జిల్లా రాజంపేట పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణలో శనివారం భారీ ప్రమాదం తప్పింది. తిరుపతి రోడ్డులోని తిరుపతి బస్సులు ఎక్కే ప్రాంతంలో ఉన్న ఒక భవనం పైనుంచి భారీ ఫ్లెక్సీ బ్యానర్ ఇనుప రాడ్లతో సహా ఒక్కసారిగా కిందపడటంతో ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి.

గాయపడిన వారిని లక్ష్మీదేవి అనే మహిళ, ఇందుకూరి దొరబాబు అనే బాలుడిగా గుర్తించారు. ప్రమాద సమయంలో ఫ్లెక్సీ ఇనుప రాడ్లతో సహా మీద పడటంతో వీరిద్దరి తలలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, బాధితులను చికిత్స నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గాలివానకే ఊడిపడ్డ ఇనుప రాడ్లు

భవనంపై చాలా రోజులుగా చినిగిపోయిన ఫ్లెక్సీలు, ప్రమాదకరమైన ఇనుప రాడ్లు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. శనివారం వీచిన ఈదురుగాలులకు సదరు ఫ్లెక్సీ ఊడిపోయి కిందనున్న ప్రయాణికులపై పడటంతో ఈ ప్రమాదం జరిగింది. నిత్యం తిరుపతి వెళ్లే ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలాంటి ప్రమాదం జరగడంపై ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల తీరుపై నిరసన:**

ప్రజలు నిత్యం సంచరించే ప్రధాన ప్రాంతాల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు ఎందుకు గుర్తించలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాద సమయంలో అక్కడ మరింత మంది ఉండి ఉంటే పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి, పట్టణంలోని ప్రమాదకరమైన ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఇనుప ఫ్రేములను గుర్తించి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.



# స్నేహితుల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం వితరణ

వేంపల్లె ప్రజాసీమ:

మూడవ శ్రావణ శనివారం కావడంతో చక్రాయపేట మండలం మారేళ్ళ మడకలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో కాలినడకన గండి క్షేత్రానికి తరలి వెళ్లారు. స్థానిక గండి రోడ్డులోని రవి రెడ్డి పెట్రోల్ బంక్ సమీపంలో వేంపల్లి పట్టణంలో ఉండే వేణుగోపాల్ రెడ్డి ,పవన్ కుమార్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సతీష్ రెడ్డి లు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆకలితో ఇబ్బందులు పడకుండా త్రాగునీరు సమస్య లేకుండా స్నేహితులంతా కలిసి చెయ్యి చెయ్యి కలిపి తమ ఆదాయంలో కొంత భాగాన్ని ఇలా సేవాభావానికి ఉపయోగించడం చాలా ఆనందంగా ఉన్నారని వారు తెలిపారు. భక్తులకు దగ్గరుండి వడ్డించడం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామని అన్నారు



# సంచార జాతులు సంస్కృతికి వారధులు

## - బిజెపి నేత గాలి హరిప్రసాద్

వేంపల్లె ప్రజాసీమ:

సంచార జాతులు సంస్కృతికి వారధులని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈనెల 30న తిరుపతి, రాజమండ్రి, 31న విజయవాడ, అనంతపురం, అనకాపల్లి లో నిర్వహిస్తున్న సంచార, అర్ధ సంచార విముక్త జాతుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంచార జాతుల వారు దేశవ్యాప్తంగా నలుమూలల తిరుగుతూ కళలకు మనుగడ కలిగిస్తూ ఆచారాలకు రూపం ఇచ్చారన్నారు. సనాతన ధర్మానికి వారదులుగా ఉండి సాంస్కృతిక వైభవం పునరుద్ధరణకు బాటలు వేస్తూ సంచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుష్పలత, రవి యాదవ్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.




# మాధురిలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు పట్టణ పరిధి మాధురి విద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మాధురి విద్యాసంస్థల అధినేత కడారి తమ్మయ్యనాయుడు పాఠశాలలో ఏర్పాటు చేసిన గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ సామాన్యులకు అర్థంకాని గ్రాంధిక భాష స్థానంలో అందరికీ సులువుగా అర్థమయ్యే వ్యవహారిక భాషా మార్పు కోసం ఉద్యమించిన గొప్ప విద్యావేత్త గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు అని కొనియాడారు. రామ్మూర్తి పంతులు చేసిన సేవలను స్మరిస్తూ ప్రతి ఏటా ఆగస్టు 29న ఆయన పుట్టినరోజును 'తెలుగు భాషా దినోత్సవం'గా జరుపుకుంటున్నామని విద్యార్థులకు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా మాధురి విద్యాలయ విద్యార్థులు తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు తెలుగుతల్లి,గిడుగు రామ్మూర్తి పంతులు వేషధారణలలో విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# స్నేహితుల ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం వితరణ

వేంపల్లె ప్రజాసీమ:

మూడవ శ్రావణ శనివారం కావడంతో చక్రాయపేట మండలం మారేళ్ళ మడకలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో కాలినడకన గండి క్షేత్రానికి తరలి వెళ్లారు. స్థానిక గండి రోడ్డులోని రవి రెడ్డి పెట్రోల్ బంక్ సమీపంలో వేంపల్లి పట్టణంలో ఉండే వేణుగోపాల్ రెడ్డి ,పవన్ కుమార్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సతీష్ రెడ్డి లు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆకలితో ఇబ్బందులు పడకుండా త్రాగునీరు సమస్య లేకుండా స్నేహితులంతా కలిసి చెయ్యి చెయ్యి కలిపి తమ ఆదాయంలో కొంత భాగాన్ని ఇలా సేవాభావానికి ఉపయోగించడం చాలా ఆనందంగా ఉన్నారని వారు తెలిపారు. భక్తులకు దగ్గరుండి వడ్డించడం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామని అన్నారు



# అమరావతి ఛాంపియన్‌షిప్‌లో మదనపల్లి యువబాక్సర్ ప్రతిభ

## - అండర్-17 విభాగంలో సిరివేలు నిఖిల్‌కు సిల్వర్ మెడల్

మదనపల్లె (ప్రజా సీమ) :

తిరుపతి నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్-2026 ముగింపు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు కోట్ల రూపాయల విలువైన బహుమతులు ,పురస్కారా లను రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు,శాప్ చైర్మన్ రవి నాయుడు,తిరుపతి జిల్లా కలెక్టర్ తదితరుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ పోటీల్లో అండర్-17 బాక్సింగ్ 66--70 కేజీల విభాగంలో మదనపల్లి ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన సిరివేలు నిఖిల్ సిల్వర్ మెడల్ సాధించి సత్తా చాటాడు. హోరాహోరీగా సాగిన పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రన్నరప్‌గా నిలిచాడు. తన విజయంపై నిఖిల్ మాట్లాడుతూ బాక్సింగ్‌కు ప్రత్యేకమైన కోచ్ లేకపోయినా యూట్యూబ్‌లో వీడియోలు చూసి ప్రాక్టీస్ చేశాను. సరైన కోచ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందే అవకాశం లభిస్తే జాతీయ స్థాయిలో రాణించి,భవిష్యత్తులో దేశం తరఫున ఆడి పతకాలు సాధించే సత్తా తనకు ఉందని ధీమా వ్యక్తం చేశాడు. ఇటీవల మదనపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడిన నేపథ్యంలో స్థానిక క్రీడాకారులకు మెరుగైన శిక్షణ,మౌలిక వసతులు,కోచ్‌లను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నిఖిల్ పేర్కొన్నాడు. మదనపల్లి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,రాష్ట్ర క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,శాప్ చైర్మన్ రవి నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని మదనపల్లిలో బాక్సింగ్‌తోపాటు వివిధ క్రీడలకు అవసరమైన మైదానాలు,శిక్షణా కేంద్రాలు,నిపుణులైన కోచ్‌లను ఏర్పాటు చేయాలని నిఖిల్ విజ్ఞప్తి చేశాడు. చిన్నవయసులోనే సరైన శిక్షణ,ప్రోత్సాహం లభిస్తే మదనపల్లి నుంచి జాతీయ,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయవచ్చని క్రీడాభిమానులు అభిప్రాయపడుతున్నారు.



# గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషోద్ధారకుడు

- జగన్, చంద్రబాబు తెలుగు భాష విధ్వంసకులు
- దేశభాషలందు తెలుగు లెస్స
- శ్వాస ఆగితే మనిషి చస్తాడు
- భాష ఆగితే జాతి చస్తుంది
- ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసి రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషోద్ధారకుడు కాగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరూ తెలుగుభాష విధ్వంసకులుగా తయారు కావడం దురదృష్టకరం, శోచనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. వ్యావహారిక తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు 163వ జయంతిని కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు తన జీవితమంతా తెలుగు భాష ఉద్ధరణ కోసం,ప్రత్యేకించి వ్యవహారిక తెలుగు భాష ఉద్ధరణ కోసం కృషి చేశారని, అందుకే ఆయన పుట్టిన రోజును ఆగస్టు 29న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగుభాషా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. తెలుగు భాష దాదాపు 2500 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం కలిగిన అతి ప్రాచీనమైన భాష. తొలి తెలుగు శాసనం కడప జిల్లాలో ఎర్రగుంట్ల సమీపాన కలమల్ల గ్రామంలో లభించడం కడప జిల్లాకే గర్వకారణం. ఎక్కువమంది మాట్లాడే భాషల్లో తెలుగు భాష ప్రపంచంలో ఏడవది, భారత దేశంలో నాలుగవది. తెలుగు భాషను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని విదేశీయుడైన నికోలాస్ కాంటి కొనియాడారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు ప్రస్తుతించారు. సుందర తెలుగు అని ప్రఖ్యాత తమిళ కవి సుబ్రహ్మణ్యం భారతి ప్రశంసించారు. అటువంటి మధురమైన తెలుగు భాషను గ్రాంథికము నుండి వ్యవహారిక భాషలోకి తెచ్చి గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషను అందరికీ అందుబాటులోకి తెచ్చారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం 2019 నవంబర్ 20వ తేదీన జీవో 85 జారీ చేయడం ఒక చారిత్రిక తప్పిదం..ఆ జీవో 85ను రద్దు చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం కొనసాగించడం మరొక చారిత్రిక తప్పిదం. దీనివలన మన మాతృభాష అయిన తెలుగు భాష మృత భాష అవుతుంది..శ్వాస ఆగితే మనిషి చస్తాడు. భాష ఆగితే జాతి చస్తుంది. తెలుగు భాష తెలుగు జాతి వారసత్వపు ఆస్తి.దీనిని పరిరక్షించి మరిన్ని మెరుగులు దిద్ది భావి తరాల వారికి అందించాల్సిన పవిత్రమైన బాధ్యత నేటి తరానికి చెందిన



మన మీద ఉంది.తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గత వైకాపా ప్రభుత్వం జారీచేసిన జీవో 85ను చంద్రబాబు ప్రభుత్వం రద్దుచేసి,రాష్ట్రంలో ప్రాథమిక విద్యను తప్పనిసరిగా మాతృభాష అయిన తెలుగు మాధ్యమంలోనే కొనసాగించాలని,తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉన్నత విద్యలో, ఉద్యోగాలలో రెండు శాతం అదనపు మార్పులు కలపాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, ఐచర్ రమణ,, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.లుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి తెలుగు భాషకు కొత్త దిశను చూపిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. విద్యార్థులు పద్యాలు, ప్రసంగాలు, తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేసే సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా తెలుగు తల్లి వేషధారణలో వచ్చిన చిన్నారులు దీప్తి, సుధీక్ష, ప్రజ్ఞ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని తెలుగు భాషను ప్రేమిద్దాం.. పరిరక్షిద్దాం అనే సందేశాన్ని చాటారు.

# వెంకన్న స్వామికి కరెన్సీ నోట్లతో నేత్రపర్వకర అలంకరణ

- పాలక మండలి ఛైర్మన్ పివి రమణ, ఇఓ కడప సుభాష్

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి కరెన్సీ నోట్లతో నేత్రపర్వకర అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించినట్లు పాలక మండలి చైర్మన్ పివి రమణ, ఇఓ కడప సుభాష్ లు వెల్లడించారు. శ్రావణమాస మూడో శనివారం సందర్భంగా ఆలయ అర్చకుడు తిరుమల వేణు ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష దివ్య అలంకరణ చేశారు. భక్తులు సమర్పించిన వివిధ ముఖ విలువలు గల కరెన్సీ నోట్లను ఉపయోగించి అత్యంత కళాత్మకంగా పట్టు పంచె కట్టు రూపాన్ని, సుందర హారాలను, మకర తోరణాన్ని, నేపథ్య అలంకరణలను తీర్చిదిద్దారు. స్వామి వారి దివ్య మంగళ స్వరూపంపై నోట్ల మాలలు, శోభాయమానమైన అలంకారాలు దర్శనమిస్తూ భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి.




# క్రీడా సేవలకు గుర్తింపు

## పీడీ నీలకంఠకు జిల్లా స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు

**పుల్లంపేట,(ప్రజా సీమ):**

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ పి. నీలకంఠరావుకు తిరుపతి జిల్లా స్పోర్ట్స్ ఎక్సలెన్స్ ద్వితీయ అవార్డు లభించింది.జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ చేతుల మీదుగా నీలకంఠరావును ఘనంగా సన్మానించి అవార్డును ప్రదానం చేశారు.విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు, క్రమశిక్షణ, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలిగేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్న నీలకంఠరావు కృషికి ఈ అవార్డు దక్కడం పట్ల ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తం చేశారు.జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ ఎక్సలెన్స్ ద్వితీయ అవార్డు అందుకోవడం ఏపీ ఆదర్శ పాఠశాలకు గర్వకారణమని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు.



# కేంద్ర పథకాలపై 'దిశా' గురి

- -అమలు తీరుపై విస్తృత సమీక్ష.
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు కలెక్టర్ ఆదేశం
- సమావేశం నికి కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్

**కాకినాడ, జిల్లా (ప్రజా సీమ )**

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలుపై జిల్లా స్థాయి అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) దృష్టిసారించింది. కాకినాడ జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆధ్వర్యంలో దిశా సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. గత సమావేశంలో చేసిన సూచనల మేరకు అధికారులు తీసుకున్న చర్యల నివేదికను పరిశీలించారు. ఆయా పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు, క్షేత్రస్థాయిలో వాటి పరిస్థితిపై చర్చించారు.ఉద్యానవనం, వైద్య ఆరోగ్యం, మహిళా--శిశు సంక్షేమం, విద్య, వ్యవసాయం, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, మున్సిపల్ శాఖల పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. పీఎంఈజీపీ, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, పోర్టు అనుసంధాన పథకాలు తదితర కేంద్ర పథకాల అమలుపైనా ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ చేపడతామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## పెనగలూరు మండలం లో రూ.1.85 కోట్లతో రహదారి అభివృద్ధి పనుల...

# భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ ఇంచార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి.

**పెనగలూరు,(ప్రజా సీమ)**

పెనగలూరు మండలంలో ఓబులి గ్రామీణ ప్రాంతాల రహదారి సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మొత్తం రూ.1.85 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న తారు రోడ్డు నిర్మాణ పనులకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఓబిలి సత్రం నుంచి అతిగారిపల్లి శ్రీరాములు గుడి వరకు, అలాగే ఓబిలి పద్మనాభ స్వామి ఆలయం నుంచి ఓబిలి అరుంధతివాడ వరకు తారు రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ఈ రహదారుల నిర్మాణంతో ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురవుతున్న రహదారి ఇబ్బందులు తగ్గి, విద్యార్థులు, రైతులు, కూలీలు, వాహనదారులకు ప్రయోజనం కలగనుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు మౌలిక వసతుల సవస్యలను ముక్కా రూపానంద రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఓబిలి గ్రామం నుంచి శ్రీబలి గ్రామంలోని పటకట్ట నుంచి పెద్ద దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణం,అలాగే ఓబిలి--టంగుటూరు మధ్య సుమారు ఒక కిలోమీటర్ మేర లో లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ఈ వంతెన నిర్మాణం ఎంతో అవసరమని ప్రజలు వివరించారు. అదేవిధంగా జతారాంపల్లి ఎగువ ప్రాంతం నుంచి ఓదేప్రవరవల్లి దిగువ ప్రాంతం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర మెటల్ రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యం మెరుగుపడితే విద్యార్థులు, రైతులు, కూలీలు, ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణుల సౌకర్యార్థం షాదీఖానా నిర్మాణం చేపట్టాలని,



స్మశానవాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని కూడా స్థానికులు విజ్ఞప్తి చేశారు.ప్రజల విజ్ఞప్తులను ముక్కా రూపానంద రెడ్డి సానుకూలంగా విని, ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ అమిరుల్లా, షేక్ కరిముల్లా, షేక్ గౌస్ బాషా, మాజీ సర్పంచ్ షేక్ హబీబ్, షేక్ బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాల వేడుకలు

- ఇంచార్జ్ హెచ్ఎం చెరుకూరి శ్రీనివాసులు

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఇంచార్జ్ హెచ్ఎం చెరుకూరి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆ పాఠశాల ఆవరణలో గిడుగు రామ్మూర్తి పంతులు, ధ్యాన్ చంద్ చిత్రపటాలకీ నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు భాష కోసం గిడుగు రామ్మూర్తి పంతులు అందించిన విశేష కృషి, హాకి క్రీడకు ధ్యాన్ చంద్ చేసిన సేవలపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉషారాణి, శారదా దేవి, పీడి భారతీ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం కాలువలో గుర్తుతెలియని యువకుడి శవం

## -వరుస ఘటనలతో ప్రజల్లో ఆందోళన

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామం శివారులో గుర్తుతెలియని యువకుడి శవాన్ని స్థానికులు కనుగొన్నారు. ఇందిసమ్మ గుడి సమీపంలో గల పోలవరం కాలువలో సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన ఒక గుర్తుతెలియని పురుషుడి శవం నీటిలో పైకి తేలుతూ కనిపించింది.కాలువలో బోర్ల పడి ఉన్న శవాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. కొడవలి గ్రామ వీఆర్వో పెదరెడ్ల పద్మశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొడవలి గ్రామ పంచాయతీ శానిటరీ సిబ్బంది సహకారంతో పోలీసులు గుర్తుతెలియని యువకుడి శవాన్ని నీటిలో నుండి బయటకు తీయించారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం అంబులెన్స్‌లో పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ సంఘటనపై గొల్లప్రోలు ఎస్సై నౌడు రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతుడు చనిపోయి రెండు రోజులు అయి ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. మృతుడు స్థానికుడు కాకపోవడంతో ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తిగా భావిస్తున్నారు.ఇతడు ఇక్కడికి ఎందుకు వచ్చాడు,ఇది ఆత్మహత్యా లేక ఎవరైనా హత్య చేసి కాలువలో పడేశారా అనే కోణాల్లో పోలీసులు ఆరా తీస్తున్నారు.

**-వరుస ఘటనలతో స్థానికుల్లో భయం:**

గడచిన బుధవారం గొల్లప్రోలు పట్టణ పరిధిలోని శ్రీరామ్ స్కూల్ సమీపంలో 45 నుండి 50 సంవత్సరాల వయసు గల ఒక వ్యక్తి శవం పొదల్లో లభ్యమైన విషయం తెలిసిందే.ఆ సంఘటన మరువక ముందే, ఇప్పుడు మండల పరిధిలోని కొడవలి గ్రామంలో మరొక వ్యక్తి కాలువలో శవమై కనిపించడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.



ప్రజాసీమ

# సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన రామకృష్ణ ఆచారి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తనను ఎంతో ఆప్యాయంగా పలకరించారన్నారు.విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రత్యేక చొరవ చూపాలని,వారి సమస్యల పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని హర్షం వ్యక్తం చేశారు.తన అనుభవంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.మదనపల్లి నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను,జరుగుతున్న అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఆరా తీశారన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు.



# వెలుగు వ్యవస్థాపకురాలు పద్మజ సేవలు స్ఫూర్తిదాయకం

- చైతన్య సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి ప్రశంసలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

దివ్యాంగులు,వృద్ధులు,నిరుపేద మహిళలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు కీర్తిశేషులు పద్మజ 21వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులు,ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ వెలుగు సంస్థ గత ఎన్నో సంవత్సరాలుగా దివ్యాంగులు,వృద్ధులు,నిరుపేద మహిళల సంక్షేమం కోసం విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు.పద్మజ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలోని అట్టడుగు వర్గాలకు అండగా నిలుస్తున్న వెలుగు సంస్థ సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.అలాగే వెలుగు సంస్థ సెక్రటరీ ఉదయ మోహన్ రెడ్డి,సంస్థ యాజమాన్యానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.వెలుగు సంస్థ ఇప్పటికీ,ఎప్పటికీ నిరుపేదల కోవెలగా,దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపే సంస్థగా నిలుస్తోందన్నారు.మదనపల్లెలో సేవా భావానికి ప్రతీకగా,అందరికీ స్ఫూర్తినిచ్చే ఆదర్శనీయమైన నిలయంగా వెలుగు సంస్థ కొనసాగుతోందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు,వృద్ధాశ్రమ వృద్ధులు మరియు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.




# పిఠాపురంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**పిఠాపురం, (ప్రజా సీమ )**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పిఠాపురం పట్టణంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు.భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు, నిర్వాహకులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# మానవత్వానికి నిలువెత్తు ప్రతిరూపం పద్మజ







- వర్ధంతి వేళ కొనియాడిన ప్రముఖులు
- విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణి,అన్నదానం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయితీ,అమ్మచెరువు మిట్ట నందు వెలుగు సంస్థ వ్యవస్థాపకురాలు స్వర్గీయ పద్మజ 21వ వర్ధంతి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపాలని వికలాంగులను ,సకలాంగులుగా సమాజంలో సమన్వయం చేయాలనే తపనతో వారి సంక్షేమం కొసం 1997లో వెలుగు సంస్థను స్థాపించారని,పద్మజ 21వ వర్ధంతి సందర్భంగా మదనపల్లె తహసీల్దార్ మాధవి,నిమ్స్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా.శివారెడ్డి,వెలుగు ప్రెసిడెంట్ రమణ రావు,ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పద్మజ విగ్రహానికి పూలమాల వేసి ఉదయ్ మోహన్ రెడ్డి,భాగ్యలక్ష్మిలు పూజలు నిర్వహించారు.బెంగుళూరు మణిపాల్ హాస్పిటల్ డాక్టర్ అరవింద రెడ్డి,సతీష్ కుమార్ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రూ.50 వేల విలువ గల యూనిఫామ్స్,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,మిట్టపల్లి కుటుంబ సభ్యులు, సిబ్బంది కలసి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పద్మజ దివ్యాంగులకు,వృద్ధులకు సేవ చేయాలనే ఉద్దేశంతో వెలుగు సంస్థను స్థాపించారన్నారు.ఆమె భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆమె సేవలు నిరంతం కొనసాగుతు న్నాయని తెలిపారు. తహసీల్దార్ మాధవి మాట్లాడుతూ నేడు 21వ వర్ధంతి జరుపుకుంటున్న పద్మజ ఎప్పటికి అందరి హృదయాలలో చిరస్మరణీయంగా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది వృద్ధులు,చిన్నారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు:





టీడీపీ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్మోహన్ రాజ

జాయింట్ కలెక్టర్ భావన ఐఏఎస్‌తో కలిసి అర్జీల స్వీకరణ

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన నాలుగు సదస్సులు

రెవెన్యూ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన చమర్తి

**రాజంపేట,(ప్రజా సీమ)**

కూటమి ప్రభుత్వం ప్రజల దీర్ఘకాలిక భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు స్పష్టం చేశారు. “ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సదస్సులు” అనే నినాదంతో ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా వేలాది మంది రైతులకు, సామాన్య ప్రజలకు మేలు జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జాయింట్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన ఐఏఎస్‌తో కలిసి చమర్తి జగన్మోహన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల నుంచి అధికారులు నేరుగా వినతులు స్వీకరించారు.లిఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు నిర్వహించిన నాలుగు రెవెన్యూ సదస్సులు అత్యంత విజయవంతమయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ భూ సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారని, వాటిని చట్టబద్ధంగా, త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఇలాంటి సదస్సుల ద్వారా నేరుగా సమస్యలకు మోక్షం లభిస్తుండటంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. నాలుగు సదస్సులను సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల అర్జీలను పరిష్కరించడంలో అంకితభావంతో పనిచేసిన రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరికీ ఆయన పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బిల్లుల విషయంలో పవన్ కళ్యాణ్‌పై బురద జల్లడం సరికాదు

-కొత్తపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు: రావు అక్షయ్

**పిఠాపురం (ప్రజా సీమ )**

కొత్తపల్లి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్‌పై బిల్లుల చెల్లింపుల విషయంలో బురద జల్లడం సమంజసం కాదని కొత్తపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు రావు అక్షయ్ పేర్కొన్నారు. నాగులాపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించడం లేదంటూ గ్రామ సర్పంచ్ గౌరీ రాజేశ్వరి నారాయణరెడ్డి నిరసన చేపట్టిన నేపథ్యంలో ఆయన స్పందించారు. బిల్లులను ఎవరూ ఆపడం లేదని, ఎం-బుక్‌లో ఒక విధంగా, ఆర్డర్ కాపీలో మరో విధంగా వివరాలు ఉండటంతోనే బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని రావు అక్షయ్ తెలిపారు. సంబంధిత రికార్డుల్లో ఉన్న వ్యత్యాసాలను సరిచేసిన అనంతరం బిల్లుల చెల్లింపులు జరిగే అవకాశం ఉందన్నారు.పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇలాంటి సమయంలో సాంకేతిక కారణాలతో జరిగిన బిల్లుల జాప్యాన్ని పవన్ కళ్యాణ్‌కు ఆపాదించి విమర్శలు చేయడం సరికాదన్నారు.నాగులాపల్లి గ్రామంలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని రావు అక్షయ్ తెలిపారు.



# మిట్స్ యూనివర్శిటీలో అట్టహాసంగా ఓనం పండుగ





- సాంప్రదాయ దుస్తులలో అలరించిన విద్యార్థులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఓనం పండుగను శనివారం విద్యార్థులు ఆనందోత్సాహా లతో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్ పాల్గొని,పండుగలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలు అని,ఒక్కో రాష్ట్రంలో జరుపుకునే పండుగలు ఆయా రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబిస్తాయన్నారు .ఏపీలో సంక్రాంతి, తెలంగా ణలో బతుకమ్మ,బోనాలు, తమిళనాట దీపావళి ఎంత ప్రసిద్ధి చెందాయో,కేరళ రాష్ట్ర పండుగ ఓనం కూడా ఆ రాష్ట్ర సంస్కృతికి ప్రతీక అని అన్నారు.ఈ ఒణం పండుగ సమానత్వం, ఐకమత్యం, సంతోషాన్ని ప్రతిబింబిస్తుందని ,విద్యార్థులు ఇలాంటి వేడుకల ద్వారా భారతీయ సంప్రదాయాల వైభవాన్ని తెలుసుకోవాలని సూచించారు. భారతదేశం సంస్కృతి,సంప్రదాయాలకు పుట్టినిల్లుగా వర్ణిస్తూ యూనివర్సిటీలోని విద్యార్థులు కేరళ సంప్రదాయాలకు అనుగుణంగా పూలతో అలంకరించిన పువ్వుల ముగ్గు,సాంప్రదాయ నృత్యాలు,పాటలు, ఆటలతో వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా,ఆర్ట్స్ అండ్ కల్చరల్ కోఆర్డినేటర్ వై.ప్రదీప్ కుమార్,సాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత,ఫ్యాకల్టీ సభ్యులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజాసీమ

# హామీల అమలుకే ప్రథమ ప్రాధాన్యం. పిఠాపురం ఆరోగ్య రంగానికి సరికొత్త రూపు





**రూ.34 కోట్లతో ఏరియా ఆసుపత్రి ఆధునికీకరణ..**

**రూ.100 కోట్లతో ప్రభుత్వ ఆయుష్ వైద్య కళాశాల**

**కొమరగిరి, చేబ్రోలు పీహెచ్‌సీలు పూర్తి..**

**విరవాడలో ఆయుష్ డిస్పెన్సరీ పనులు తుది దశకు**

**ఆసుపత్రులకు కనెక్టింగ్ రోడ్ల నిర్మాణం.**

**కాకినాడలో రూ.36.6 కోట్లతో క్యాన్సర్ చికిత్సా కేంద్రం**

పిఠాపురం:(ప్రజా సీమ )



నాణ్యమైన వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో పిఠాపురం నియోజకవర్గంలో ఆరోగ్య రంగాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు వేగవంతమవుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే శ్రీ పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో ఆసుపత్రుల ఆధునికీకరణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతం, ఆయుష్ వైద్య సేవల విస్తరణ, వైద్య విద్యా సంస్థల ఏర్పాటుతోపాటు రోగుల రాకపోకలకు అనుగుణంగా కనెక్టింగ్ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నారు.సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీకి అనుగుణంగా పిఠాపురంలోని 30 పడకల పాత కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రూ.34 కోట్ల అంచనా వ్యయంతో 100 పడకల అత్యాధునిక ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నారు. 4.67 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన ఈ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతుండగా, ఇప్పటికే సుమారు 50 శాతం పనులు పూర్తయ్యాయి.ఆసుపత్రిలో ఆధునిక ఐసీయూ, అధునాతన వైద్య పరీక్షా ప్రయోగశాలలు, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, 30 పడకల ప్రసూతి విభాగంతోపాటు చిన్నపిల్లల వైద్యం, కంటి వైద్యం, ఎముకల వైద్యం వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ భవనం, మార్చురీ, లక్ష లీటర్ల సామర్థ్యం కలిగిన సంప్ తదితర మౌలిక సదుపాయాల పనులు కూడా చేపడుతున్నారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే పిఠాపురం పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల్లోని ఆరు మండలాలకు చెందిన సుమారు మూడు లక్షల మంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.రూ.100 కోట్లతో ఆయుష్ వైద్య కళాశాలపిఠాపురాన్ని వైద్య విద్యా రంగంలో ప్రత్యేక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నేషనల్ ఆయుష్ మిషన్ కింద ప్రభుత్వ ఆయుష్ వైద్య కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. సుమారు రూ.100 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ కళాశాల, అనుబంధ అభివృద్ధి పనుల కోసం నియోజకవర్గంలో భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. కళాశాల ఏర్పాటుతో వైద్య విద్యకు ఊతమివ్వడంతోపాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది.గ్రామీణ ప్రాంతాలకు చేరువలో ఆరోగ్య సేవలుగ్రామీణ ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు యు.కొత్తపల్లి మండలం కొమరగిరి, గొల్లప్రోలు మండలం చేబ్రోలులో రూ.50 లక్షల చొప్పున నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనులు పూర్తయ్యాయి. ఇవి ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. విరవాడలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆయుష్ డిస్పెన్సరీ పనులు తుది దశకు చేరుకున్నాయి.కాకినాడలో క్యాన్సర్ చికిత్సకు అధునాతన కేంద్రంపిఠాపురం నియోజకవర్గంతోపాటు కాకినాడ జిల్లా ప్రజలకు అత్యున్నత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రూ.36.6 కోట్ల వ్యయంతో అధునాతన క్యాన్సర్ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇందులో సీటీ సిమ్యులేటర్, హెచ్‌డీఆర్ బ్రాకీథెరపీ, డోసిమెట్రీ వంటి ఆధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు.గ్రామీణ స్థాయి ఆరోగ్య కేంద్రాల నుంచి అత్యాధునిక క్యాన్సర్ చికిత్స వరకు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువ చేయడమే లక్ష్యంగా చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలు పిఠాపురం నియోజకవర్గ ఆరోగ్య రంగానికి కొత్త రూపును తీసుకురానున్నాయి. ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా పిఠాపురాన్ని సమగ్ర ఆరోగ్య సేవలకు కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

# విజయవంతంగా 212వ వారానికి చేరిన 'డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం






**పిఠాపురం పశువుల సంత ప్రాంగణంలో నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం**

**పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో నిర్వహిస్తున్న...**

**జనసేన గొల్లప్రోలు మండల అధ్యక్షులు -జ్యోతుల శ్రీనివాస్**

పిఠాపురం (ప్రజా సీమ )

మహాదాత డొక్కా సీతమ్మ అమూల్యమైన సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న 'డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం' విజయవంతంగా 212వ వారానికి చేరుకుంది.ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత ప్రాంగణంలో ఆకలితో అలమటించే నిరుపేదలకు ఎంతో ప్రేమతో, నాణ్యమైన భోజనాన్ని ఇక్కడ ఉచితంగా అందిస్తున్నారు. కేవలం ఒక్క రోజుతో ముగిసిపోయే కార్యక్రమం కాకుండా, ప్రతి వారం నిరంతరాయంగా కొనసాగుతూ ఈ కేంద్రం పేదల ఆకలి తీరుస్తోంది.జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రజాసేవా ఆశయాలకు అనుగుణంగా ఈ అద్భుత సేవా కార్యక్రమాన్ని జనసేన పార్టీ గొల్లప్రోలు మండల అధ్యక్షులు శ్రీ జ్యోతుల శ్రీనివాస్ అంకితభావంతో, బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు జ్యోతుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. "ఒక పూట అన్నం పెట్టడం ద్వారా నిరుపేదల మొఖంలో చూసే చిరునవ్వు, వారి మనసులో కలిగే తృప్తే ఈ సేవకు సార్థకత. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడమే నిజమైన మానవత్వం. 'అన్నదానం మహాదానం – సేవే పరమో ధర్మః' అనే నినాదంతో, ప్రజాసేవే లక్ష్యంగా జనసేన పార్టీ తరపున ఈ కార్యక్రమాన్ని ఇలాగే నిరంతరం ముందుకు తీసుకెళ్తాం" అని పేర్కొన్నారు

# ఎస్కార్ట్ క్రేన్ ప్రారంభం.

(ప్రజా సీమ )

సింగరేణి సంస్థ ఆర్జీ3 పరిధిలోని పద్యాల అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్‌లో నూతన ఏసీఈ/ఎస్కార్ట్స్ క్రేన్ ప్రారంభోత్సవం చేశారు.అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్‌లో మెటీరియల్ నిర్వహణను మరింత వేగవంతం చేసేందుకు ఏర్పాటు చేసిన నూతన ఏసీఈ / ఎస్కార్ట్స్ క్రేన్‌ను సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వర్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న ప్రాజెక్ట్ ఇంజనీర్ టి. రఘురాం చేతుల మీదుగా ఈ నూతన యంత్రాన్ని ప్రారంభించారు.?ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ధూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. జనార్ధన్, మైన్ మేనేజర్ హస్తి పెంచలయ్య, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి. రావు, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సాయికృష్ణ, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ క్రాంతి, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ మండల కొమురయ్య తదితర అధికారులు, ఉద్యోగులు మరియు కార్మికులు పాల్గొన్నారు.?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అడ్రి యాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్‌లో నూతన క్రేన్ అందుబాటులోకి రావడం ద్వారా భూగ ర్భంలో మరియు ఉపరితలంలో మెటీరియల్ హ్యాండ్లింగ్, యంత్రాల నిర్వహణ వంటి పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుం దన్నారు. ఈ ఆధునిక యంత్రం వినియోగంతో పని సామర్థ్యం పెరగడంతో పాటు, ఉత్పా దకత మరియు భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని వారు పేర్కొన్నారు.

# కాంట్రాక్టు పారామెడికల్ ఎంప్లాయిస్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ఐటియుసి డివిజన్ కన్వీనర్ కృష్ణమూర్తి డిమాండ్**

మదనపల్లె (ప్రజా సీమ) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో (డీఎంఈ,ఎపి వివిపి,డీపిహెచ్) మూడు విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సెస్,ఫార్మసిస్ట్స్,ల్యాబ్ టెక్నీషియన్లు ఇతర పారా మెడికల్ సిబ్బంది ఐక్యవేదికగా వృత్తి పరమైన సమస్యలు,దీర్ఘకాలిక న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించి పరిష్కారం చేయాలని కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ మరియు ఐటియుసి డివిజన్ కన్వీనర్,నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.కృష్ణమూర్తిలు డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా శనివారం మదనపల్లె జిల్లా ప్రభుత్వ బోధన ఆసుపత్రిలో భోజన విరామ సమయం నందు జేఏసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులతో కలిసి కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సస్,అల్లైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ (పారా మెడికల్ సిబ్బంది)ని రెగ్యులర్ చేయాలని కోరారు.రెగ్యులర్ చేసేవరకు వంద శాతం గ్రాస్ శాలరీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.డ్యూటీలో మరణించిన కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కి రూ.15 లక్షలు,విధి నిర్వహణలో చనిపోయి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,కాంట్రాక్టు ఎంప్లా యిస్ పరస్పర అంగీకార బదిలీలు,వెంటనే అమలు చేయాలన్నారు.రెగ్యులర్ ఎంప్లాయిస్ కి ఇచ్చినట్లు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కి కూడా పెయిడ్ సిక్ లీవ్స్ ఇవ్వడంతోపాటు,కాంట్రాక్ట్ వాళ్ళకి కూడా ఈహెచ్ఎస్ హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని కోరారు.




# నిబంధనలకు విరుద్ధంగా బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వహణ

**- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు**

**- బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ ఆగ్రహం**

మదనపల్లె (ప్రజా సీమ)

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో మున్సిపల్ అనుమతులు,ట్రేడ్ లైసెన్స్ లేకుండా అక్రమ భవనాలలో యథేచ్ఛగా సాగుతున్న బార్ అండ్ రెస్టారెంట్ల దందాలపై ఎక్సైజ్ శాఖ మౌనం వహించడం సిగ్గుచేటని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి,నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ అనధికార బార్లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ స్వయంగా ఎక్సైజ్ శాఖకు అధికారికంగా లేఖ రాసినప్పటికీ,అధికారులు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.?ఈ మేరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఎక్సైజ్‌కు అత్యవసర ఫిర్యాదు అందజేసినట్లు పునీత్ కుమార్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ?నిబంధనలను ఉల్లంఘిస్తూ మహిళలు మరియు విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్న అక్రమ బార్లను వెంటనే తనిఖీ చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.?మున్సిపాలిటీ నుండి హెచ్చరికలు ఉన్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం చేశారు.?తక్షణమే స్పందించి అక్రమ బార్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,లేనిపక్షంలో ప్రజా సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



# నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

(ప్రజా సీమ )

ఉద్యోగులు,ఉపాధ్యాయులు, కార్మికులు, పింఛన్‌దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో తాండూర్ మండల కార్యాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.తాండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ గారి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. వేతన సవరణను అమలు చేయాలని, నూతన పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.అలాగే పెండింగ్‌లో ఉన్న ఆరు కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, రూ.12 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని కోరారు.తమ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 10వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతామని ఉద్యోగులు తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma